సూర్య

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

12 సోమవారం ఆగస్టు 2024 పేజీలు 08


# శ్రీరామ ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు

## టూరిజం హబ్ గా ఒంటిమిట్ట

## రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ శ్రీరామ ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయడం చాలా హర్షించదగ్గ విషయమని, ఒంటిమిట్టను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం ఒంటిమిట్ట మండలం లోని శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్

7లో

# మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

## ఏపీ మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:రాష్ట్రం లో టీడీపీ ప్రభుత్వంతోనే మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఏపీ మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ అన్నారు. ఆదివారం పొద్దుటూరు అంజుమన్ ఆహాలే ఇస్లాం సంస్థ ఆధ్వర్యంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్,స్థానిక శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు హాజరైన వందలాదిమంది ముస్లిం మైనార్టీ సోదరులను ఉద్దేశించి మంత్రి ఫరూక్ ప్రసంగిస్తూ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం మైనార్టీల సంక్షేమంకు బృహత్తర పథకాలు కు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో మైనార్టీల సంక్షేమంకు తీవ్ర విఘాతం కలిగిందని, మైనార్టీలందరినీ జగన్ ప్రభుత్వం దగా చేసిందని ధ్వజమెత్తారు. 2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ఎన్నో పథకాలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం టిడిపి చేపట్టిన సంక్షేమ పథకాలను పూర్తిగా నిలిపి వేసి మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలి వేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ముస్లింలు36.18 లక్షలు ఉన్నారని, వీరి సంక్షేమం కోసం వైసీపీ నిలిపి వేసిన పథకాలు అన్నింటిని తిరిగి ప్రవేశపెట్టి కూటమి ప్రభుత్వం మైనార్టీ లకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని, అండగా నిలుస్తామని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టం సవరణల బిల్లును పార్లమెంటులో ప్రవేశం పెట్టడం జరిగిందన్నారు. వక్ఫ్ చట్టం సవరణలు,

2లో




## పెనగలూరులో యదేచ్ఛగా కబ్జాలు - కొనసాగుతున్న భూ దోపిడి

## గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారం - చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: రాష్ట్రంలో అధికారం మారింది, ముఖ్యమంత్రి మారారు, పాలన మారింది, అధికారులు కూడా మారారు, అయితే అన్నీ మారినా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనమలూరు మండలంలో భూ దోపిడీ చేసే వ్యక్తుల తీరు మాత్రం మారలేదు. గత ప్రభుత్వంలో వందలాది ఎకరాలు అధికారుల సాక్షిగా కబ్జాలకు గురై రికార్డుల్లో అనధికారికంగా ప్రత్యక్షమైనా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మరి ప్రస్తుతం వైసీపీ అధికారం కోల్పోయి టీడీపీ అధికారంలోకి వచ్చిన పరిస్థితుల్లో ఏ మాత్రం మార్పు రాలేదని, దున్నేవాడిదే భూమి అన్నట్లు ఆక్రమించుకున్న వాళ్ళదే ప్రభుత్వ భూమిలా పెనగలూరులో పరిస్థితి తయారయింది. మారుమూల గ్రామాలలో అయితే యదేచ్ఛగా ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న అడ్డుకోవాల్సిన అధికారులు మాత్రం మనకెందుకులే అంటూ ఎంచక్కా అందిన కాడికి లాగేసుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఎంతలా అంటే పెనగలూరు మండలంలో ఉన్నతాధికారులు దర్యాప్తు చేపడితే మాత్రం విస్తు పోయే నిజాలు బయటికి వచ్చే అంతలా. స్మశానాలను, ప్రభుత్వ స్థలాలను, ప్రభుత్వ భూములను, వాగులను, వంకలను, చెరువులను, కొండలను సైతం కబ్జా చేసేసి పెనగలూరులో కొందరు అనకొండల్లా మారారు. అనకొండ అనే భారీ పాము అయినా ఆకలి తీరితే విశ్రాంతి తీసుకుంటుందేమో కానీ పెనగలూరు మండలంలో కొందరు కబ్జారాయులకు మాత్రం ఎంత భూమి ఆక్రమించుకున్న వారి ఆకలి తీరడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు భూములు గత ప్రభుత్వ హయాంలో స్వాహా అయ్యాయి. మరి మిగిలిన భూములను కూడా స్వాహా చేసేందుకు చాపకింద నీరులా చదును చేసుకుంటూ వెళ్తున్న వాటిని అడ్డుకునే వ్యవస్థ పెనగలూరు లేకపోవడంతో కబ్జారాయుళ్ళు ఆడింది ఆట పాడిందే పాటల పరిస్థితి తయారయింది.

### కబ్జాలు కాపాడుకునేందుకే జంపు జిలానీలు

వైసిపి హయాంలో తాము చేసిన కబ్జాలు కాపాడుకునేందుకే కొందరు వ్యక్తులు టిడిపి పార్టీలోకి వలసలు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. వైసిపి హయాంలో తాము చేసిన అవకతవకలకు టిడిపిలో వారు అడ్డు తగలకూడదు అంటే తాము కూడా టిడిపిలో ఉంటేనే బాగుంటుందని ఉద్దేశంతో టిడిపి వైపు చాలామంది నాయకులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల ముందు కొందరు ఆ తతంగం పూర్తి చేసి తమ భూములను కాపాడుకునేందుకు మంచిగానే ప్లాన్ వేసుకుని సక్సెస్ అయ్యారు. అయితే ప్రస్తుతం పెనమలూరు మండలంలో గత ప్రభుత్వంలో భూముల విషయంలో పెత్తనం చేసిన నాయకులే ప్రస్తుతము కూడా పెత్తనం చేయడానికి సిద్ధమవుతుండడంతో అధికారం మారిన ఇక్కడ

2లో

# 10 కోట్లతో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కి శంకుస్థాపన



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : ఎర్రముక్కపల్లి- విశ్వనాథపుర రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణానికి ఆదివారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప- చింతకొమ్మదిన్నె మండల ప్రజలు గత 40 ఏళ్లుగా రైల్వే బ్రిడ్జి లేక అనేక సమస్యలు ఎదుర్కొనే వారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుంది. అందులో భాగంగానే రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ 10 కోట్ల నిధులతో శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం ఏడాదిలోపే పూర్తి చేసి చింత కొమ్మదిన్నె కడప ప్రజలకు అంకితం చేస్తామని వారు తెలిపారు. త్వరిత గతిన బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే అధికారుల సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం జిల్లా వాసి ముఖ్యమంత్రి అయిన కడప ప్రజల సమస్యలు పట్టించుకోలేదని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా చింతకొమ్మదిన్నె కడప ప్రజలు రైల్వే బ్రిడ్జి కారణంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని ఆయన తెలిపారు. ఏడాదిలోపు బ్రిడ్జి పూర్తి నిర్మాణానికి అన్నిఏర్పాట్లు చేస్తామని

2లో

# అవుకు రిజర్వాయర్ నుండి విడుదల చేసిన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: అవుకు రిజర్వాయర్ నుండి గండికోట ప్రాజెక్టుకు రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డితో కలిసి స్థానిక ఎమ్మెల్యే చెదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేషరెడ్డి నీటిని విడుదల చేశారు. అవుకు రిజర్వాయర్ నుండి గాలేరు నగరి సుజల స్రవంతి (జిఎన్ఎస్ఎస్) కాలువ

2లో

# మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

చట్టం పై మైనార్టీల్లో తీవ్ర ఆందోళన, అనుమానాలు వ్యక్తం అవుతున్న పరిస్థితులను సియం చంద్రబాబు కు మైనార్టీ సంఘాల తరపున వివరించామని తెలిపారు. చంద్రబాబు కృషి తోనే వక్ఫ్ చట్టం సవరణ బిల్లు ను పార్లమెంటరీ జాయింట్ యాక్షన్ కమిటీ పరిశీలనకు కేంద్రం పంపిందన్నారు. మైనార్టీలకు సంభందించిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం, అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలను కూటమి ప్రభుత్వం తీసుకుం టుందని వివరించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి జన వికాస కార్యక్రమం,సిఎస్ఎస్ కింద 60:40 భాగస్వామ్యంలో భాగంగా రూ. 447.06 కోట్లు మంజూరు కాగా,రూ. 93.67 కోట్లతో 77 ప్రాజెక్టులను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో 10 జూనియర్ కళాశాలలు, 9 ఐటిఐ కళాశాలలు, 5 పాలిటెక్నిక్ కళాశాలలు, 18 రెసిడెన్షియల్ పాఠశాలలు, 35 హాస్టలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో 16 ప్రాజెక్టులు పూర్తయ్యాయని,13 నిర్మాణంలో ఉన్నాయని 43 ప్రారంభం కాలేదు అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ పనుల పూర్తిని గాలికి వదిలేసి, పనులన్నిం టినీ నిలిపి వేశారని ధ్వజమెత్తారు. విజయవాడలో రూ.80 కోట్లతో టిడిపి ప్రభుత్వం హజ్ భవనాన్ని మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం హజ్ భవన నిర్మాణాన్ని అసలు పట్టించుకోలేదని విమర్శించారు. ఉర్దూ భవనాలు, షాది ఖానాల నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం 342 ప్రాజెక్టులు మంజూరు చేశామని, 196 పూర్తయ్యాయని,146 ప్రారంభం కాలేదని,రూ. 83.15 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం కేవలం 46 ప్రాజెక్టను మంజూరు చేసి, 2 ను మాత్రమే పూర్తి చేయడం మైనారిటీల పట్ల ఆ పార్టీకి ఉన్న వైఖరి స్పష్టం అవుతుందని అన్నారు. కడపలో హజ్ భవనం నిర్మాణం కోసం రూ. 24 కోట్లు మంజూరు చేసామని,రూ. 15 కోట్లతో 80 శాతం పనులు పూర్తి అయినప్పటికీ, టిడిపి ప్రభుత్వం చేపట్టిందన్న ఒకే ఒక కారణంతో సీఎంగా తన సొంత జిల్లా కేంద్రంలో జగన్ హజ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయకపోవడం, డిప్యూటీ సియమ్ అంజాద్ బాషా కరివేపాకు లాగా పట్టించుకోలేదని, జగన్ సైకో పాలనకు కడప హజ్ భవనం ప్రత్యక్ష నిదర్శనమని విమర్శించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ముస్లిం లకు అన్యాయం జరిగిందని ముస్లిం పేదప్రజలకు అందే పథకాలను రద్దు చేసి ఆర్థికంగా దెబ్బతీశారని నేడు కూటమి ప్రభుత్వం ఆపథకాలను పునరుద్దించడం రాయలసీమప్రాంతంలో ఉండే ముస్లిం వ్యక్తికీ మైనార్టీ మంత్రి పదవి ఇవ్వడం గర్వకారమని పూర్వీకులు మసీదులకు ఇచ్చిన స్థలాలని ఎవరైనా కబ్జాలుచేస్తే సహించేది లేదని వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతామని తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ఈప్రభుత్వం లో ముస్లింలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వివరించారు. కార్య క్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సియం సురేష్ నాయుడు, నియోజకవర్గ పరిశీలకుడు ప్రసాద్, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షుడు బేపారి జాకిర్ అహ్మమ్మద్, వివిధ ముస్లిం సంఘాల ప్రతినిధులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# బి.ఆర్క్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా వివిధ విద్యా సంస్థల్లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(బి.ఆర్క్)లో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. ఈ విషయాన్ని ఏపీ బి.ఆర్క్ ప్రవేశాల కన్వీనర్, డాక్టర్ వైఎస్సార్ ఏఎఫ్ఏయూ ఇంచార్జి వైస్ చాన్సలర్ ఆదివారం తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు ఇంటర్ లేదా డిప్లొమా(10o3) పూర్తి చేసి.. నాటా(నేషనల్ ఆప్టి ట్యూడ్ టెస్ట్ ఇన్ ఆర్కిటెక్చర్)అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 19వ తేదీలోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సర్టిఫికెట్ల పరి శీలన, వెబ్ ఆప్షన్లు, ఫీజుల చెల్లింపు ప్రక్రియ ఆన్లైన్లోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఏయూ)లో 44 సీట్లు, గుంటూరులోని ఏఎన్ యూ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ లో 44 సీట్లు, భీమవరంలోని ఎం.ఆర్.కె. కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో 15సీట్లు, తిరుపతి లోని చదలవాడ అరుణ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో 28 సీట్లు, కడపలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీలో 44 సీట్లు అందుబా టులో ఉన్నాయి.అప్డేట్ సమాచారం కోసం వెబ్ సైట్ను సందర్శించాలని సూచించారు.

# అవుకు రిజర్వాయర్ నుండి విడుదల చేసిన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా మీరు గండికోట ప్రాజెక్టుకు చేరింది. రాయలసీమ రైతాంగం సాగునీరు అందించడం ద్వారా పంటలను పరిరక్షించాలని మంత్రి చంద్ర బాబు నాయుడును, మంత్రి నిమ్మల రామానాయుడుని, ఇటీవల జమ్మల మడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి, కోరిన నేపథ్యంలో నీటిని విడుదల చేయడం జరిగింది. ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డితో పాటు, జమ్ములమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపే ష్ రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు నష్టం కలిగించే జీవో 117ను రద్దు చేయాలి

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న



కడప ఎడ్యుకేషన్ మేజర్న్యూస్: విద్యారంగంలో సమస్యలు పరి ష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలే గానీ ప్రభుత్వ పాఠశా లలకు తీవ్ర నష్టం కలిగించే 117 జీవో నెంబర్ ను ప్రవేశ పెట్టడం దుర్మార్గమని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం అంకన్న నిప్పులు చెరిగారు . ఆదివారం యూని యన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అంకన్న మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలలో 10 మంది విద్యార్థులలోపు ఉన్న పాఠశాలలను మూసి వేసే ప్రయత్నం ప్రస్తుతం జరుగుతోందని ఇది విద్యా రంగానికి, పాఠశాలల మనగుడకు తీవ్ర హాని చేసే విధంగా ఉందని మండిపడ్డారు ఈ జీవో నెంబర్ 117 కారణంగా 3,4,5 తరగతుల విలీనంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి వేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ధ్వజమెత్తారు ఈ జీవో కారణంగా గ్రామీణ ప్రాంత పేద బడుగు బలహీన వర్గాలు చెందిన విద్యార్థులు పాఠశాల విద్యకు దూరం అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా హక్కు చట్టాన్ని కూడా ఉల్లంఘించ డం శోచనీ యమన్నారు 117 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో పిడియస్ యు నాయకులు చైతన్య,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి సన్నిధిలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే తనయుడు తలనీలాలు



బ్రహ్మంగారిమఠం మేజర్న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమ ఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ ప్రాంగణంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ రెడ్డి భార్గవ్ రామ్ నాయు డు తనయుడు వీర నాగిరెడ్డికి తలనీలాలు కార్యక్రమం నిర్వహించారు. అనం తరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు వీరికి మఠం యాజ మాన్యం ప్రత్యేక స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి నీ శ్రీ దత్తాత్రేయ స్వామివారిని కలవడం జరిగింది ఈ సందర్భంగా వారిని సన్మానించారు వారి కి ఫోటోను అందజేశారు. అనంతరం జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు వారికి మఠం యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వేణు స్వామి ఆయన కుమారుడు తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకుడు జగదీశ్వర్, శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి పుస్తకాలను వారికి అందజేశారు.

# అధికారం మారినా తీరు మారలే!

(మొదటి పేజీ తరువాయి)

తతంగం మారలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి చూడాలి ఉన్న తాధికారులు ఇప్పటికైనా పెనగలూరు భూకబ్జాలపై దృష్టి సారిస్తారో లేదో.

**అవకతవకలకు కేంద్ర బిందువు ఆ సారే?**

పెనగలూరు మండలంలో రికార్డులు అవకతవకలకు, భారీగా ప్రభుత్వ భూములు పరుల పాలు అవ్వడానికి గతంలో ఇక్కడ పనిచేసిన ఒక సారే కారణమని మండల ప్రజలు కోడై కూస్తున్నారు. ఆయన హయాంలో ప్రభుత్వ స్థలాలు ప్రత్యక్షంగా కళ్ళ ముందర ఆక్రమించుకొని భవనాలు నిర్మిస్తున్న పట్టించుకోలేదని, ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్న ఉన్నతాధికారులకు మాత్రం ఏమీ జరగనట్లు నివేదికలు పంపారని, అలాగే ఎవరికి కావాల్సిన విధంగా వారు రికార్డులను ట్యాంపరింగ్ చేసుకుని ప్రత్యేకంగా ఒక డీకేటి రిజిస్టర్ ని మెయింటినెన్స్ చేసే అంత చదువు ఆ అధికారి ఇవ్వడంతో పెనగ లూరు మండలంలో ప్రభుత్వ భూములకు అధికారి చలవతో చాలామంది యజమానులయ్యారు. మరి ఆ అధికారి కి సదరు కబ్జాదారులు బాగానే స్వామి భక్తిని చాటుకున్నారని పలువురు బహిరంగంగానే తెలియజేస్తున్నారు. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి ఆ అధికారి బాగుపడిన ప్రభుత్వ ఆశయాలు, పేద ప్రజలకు భూ పంపిణీ వంటి కార్యక్రమాలు మాత్రం పక్కదారి పట్టాయి. మరి పెనగలూరు లోని భూ మాయను ఎవరు చేదిస్తారో తెలియదు కానీ ఆ అధికారి పుణ్యమా అని ప్రభుత్వ భూముల మనుగడే పెనగలూరులో ప్రమాదకరంగా మారింది. మరి చూడాలి ఉన్నతా ధికారులు పెనగలూరు రెవిన్యూ అవకతవకలపై దృష్టి సారిస్తారో లేక మన శాఖే కదా ఎందుకులే అనుకుంటారో.

# సర్పంచులు,కార్యదర్శులకు మూడు రోజులు శిక్షణ తరగతులు : ఎంపిడిఓ

చెన్నూరు, మేజర్న్యూస్ : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు చెన్నూరు మండలంలోని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు మూ డు రోజుల పాటు శిక్షణా తరగతులు చేపడుతున్నట్లు ఎంపిడీవో సుబ్రహ్మ ణ్యం శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 12 నుంచి మూ డు రోజుల పాటు ప్రభుత్వ ఆదేశాలతో గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధి దీపాల నిర్వహణ ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై పంచాయతీ సర్పం చులు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఆయా గ్రామాల సర్పంచ్లు,కార్యదర్శులు తప్పకుండా హాజరై పంచా యతీలను అభివృద్ధి పదంలో నడిపించాలని ఎంపిడిఓ కోరారు.

# బద్వేల్ రూరల్ సీఐగా యం. నాగభూషణ బాధ్యతలు



గోపవరం మేజర్న్యూస్: బద్వేల్ రూరల్ సీఐగా నంద్యాల జిల్లా ఆత్మ కూరు సర్కిల్ నందు సీఐగా పనిచేసి బదిలీపై బద్వేల్ రూరల్ సీఐగా ఆదివారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం అయన మాట్లాడుతూ బద్వేలు గోపవరం రూరల్ ప్రాంతంలో అసాంఘిక సంఘటనలు జరగకుండా బహి రంగంగా మద్యపానం జరగకుండా తగు చట్టపరమైన చర్యలు తీసుకుం టామని వారు తెలిపారు.

# 10 కోట్లతో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జికి శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)



తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టక్కోలి కృష్ణారెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం మోహన్ బాబు, డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి, గగ్గుటూరు నజీర్, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, సిరాజ్, శివశంకర్, ఏటూరు రామచంద్రారెడ్డి, మునేంద్ర, మహేశ్వర్ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,జోగినేని చంద్ర, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం

## ఆగస్టు 15వ తేదీ నుంచి బిజెపి నూతన కార్యక్రమం

### పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆగస్టు 15వ తేదీ నుండి బిజెపి నూతన కార్యక్రమం చేపడుతుందని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు తెలియ జేశారు. ఆదివారం ఆయన తన స్వగృహంలో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆగస్టు 15 నుండి నూతన కార్యక్రమం వారధి పేరుతో బిజెపి రాష్ట్ర కార్యాలయం విజయవాడలో ప్రారం భిస్తుందని, బిజెపి పార్టీ నుండి ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎంపీలు రోజుకొకరు చొప్పున పార్టీ కార్యాలయం లో అందు బాటులో ఉండి, పార్టీ కార్యకర్తలు ప్రజల సమస్యలు పరిష్కారానికై వారు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోగలరని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. బిజెపి కార్యకర్తలు తమ సమస్యలను పార్టీ నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులకు నేరుగా తెలియజేసేందుకు ప్రారం భించిన బిజెపి వారధి కార్యక్రమంలో భాగంగా, బిజెపి ప్రజాప్రతినిధులు ప్రతి నెలా కింద పేర్కొన్న సమయంలో విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అందుబాటులో ఉంటారన్నారు.

దగ్గుబాటి పురందేశ్వరి బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రతి నెల మొదటి సోమవారం, మూడోవ సోమవారం అందుబాటులో ఉంటారు.

నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి శాసన సభ్యులు ప్రతి నెల నాలుగోవ సోమవారం, నాలుగవ మంగళవారం అందుబాటులో ఉంటారు.

మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతినెల మొదటి మంగళవారం, మూడవ మంగళవారం అందుబాటులో ఉంటారు.

సుజనా చౌదరి శాసనసభ్యులు ప్రతినెల మొదటి బుధవారం, రెండవ బుధవారం అందుబాటులో ఉంటారు.

ఈశ్వర రావు శాసన సభ్యులు ప్రతి నెల మూడవ బుధవారం, మూడవ గురువారం అందుబాటులో ఉంటారు.

కామినేని శ్రీనివాసరావు శాసనసభ్యులు ప్రతి నెల మొదటి గురువారం, రెండవ గురువారం అందుబాటులో ఉంటారు.

విష్ణుకుమార్ రాజు శాసన సభ్యులు ప్రతి నెల నాలుగోవ బుధవారం, నాలుగవ గురువారం అందుబాటులో ఉంటారు.

సీఎం రమేష్ ఎంపీ ప్రతి నెలలో మొదటి శుక్రవారం, రెండవ శుక్రవారం అందుబాటులో ఉంటారు.

ఆది నారాయణ రెడ్డి శాసన సభ్యులు ప్రతి నెల మూడవ శుక్రవారం, మూడవ శనివారం అందు బాటులో ఉంటారు.

పార్థసారథి శాసన సభ్యులు ప్రతి నెలలో నాలుగవ శుక్రవారం, నాలుగవ శనివారం అందుబాటులో ఉంటారు.

భూపతి రాజు శ్రీనివాస వర్మ కేంద్ర మంత్రి ప్రతి నెల మొదటి శనివారం, రెండవ శనివారం అందుబాటులో ఉంటారు.

సోము వీర్రాజు జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ ప్రతి నెలలో రెండవ సోమవారం, రెండవ మంగళవారం అందుబాటులో ఉంటారు.

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ

### పరోపకారి తిరుపాల్ రెడ్డి చిరస్మరణీయులు

### వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి





సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు గ్రామానికి చెందిన దేవిరెడ్డి తిరుపాల్ రెడ్డి వ్యవసాయ కుటుంబం లో జన్మించాడని, గత మూడు దశాబ్దాల క్రితం పులివెందుల పట్టణానికి చేరుకొని, రెడ్డిమెస్ పేరుతో విద్యార్థులు, నిరుద్యోగులకు ఒక చిన్నభోజనశాల ఏర్పాటు చేసి, పేద విద్యార్థులకు నామమాత్రపు రుసుముతో నాణ్యమైన భోజనం అందించేవారని, పేదరికంలో ఉన్నవారికి తన వంతు సాయం అందించేవారని, సరిగ్గా పది సంవత్సరాల క్రితం ఇదేరోజు జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఆయన హఠాన్మరణం పొందారని, ఆయన దశమ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు దివ్యాంగులకు చేయూత నందించడం అభినందనీయమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దేవిరెడ్డి తిరుపాల్ రెడ్డి దశమ వర్ధంతిని పురస్కరిం చుకొని, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక సంస్మరణ కార్యక్రమంలో వారు, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించి, ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు 20 మంది దివ్యాం గుల కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రెడ్డిమెస్ యాజమాన్యం వారి సేవస్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సంద ర్భంగా దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి ఆర్. వెంకటసుబ్బయ్య , శీలం సునీల్, దివంగత తిరుపాల్ రెడ్డి సతీమణి దేవిరెడ్డి నారాయణమ్మ, కుమారుడు దేవిరెడ్డి మాధవరెడ్డి, కుమార్తెలు సుమతి, పవిత్ర, అల్లుళ్లు గళ్ళూరి కుళ్ళాయి రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# పుల్లంపేటలో రైళ్లు నిలుపుదల చేయండి

### స్టేషన్‌మాస్టర్‌కు బిజెపి నాయకులు వినతి



పుల్లంపేట,మేజర్ న్యూస్ పుల్లంపేట రైల్వేస్టేషన్ నందు ప్రజల సౌకర్యార్థం వివిధ రైళ్ళను ఆపేందుకు కృషి చేయాలని ఆదివారం స్టేషన్ మాస్టర్‌కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. స్టేట్ కౌన్సిల్ కమిటీ సభ్యులైన సాధు సుబ్బరాయుడు, కంబాల శ్రీనివాసులు, గడికోట రామకృష్ణ, శంకర్ రాజు కలిసి చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ యాదవ్, స్టేషన్ మాస్టర్ చంద్రమౌళి తో సమావేశమై రైళ్ల నిలుపుదలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లంపేట మండల ప్రజల సౌకర్యార్థం నంద్యాల రేణిగుంట డెమో రైలు, తిరుపతి నిజామాబాద్ రాయలసీమ ఎక్స్ప్రెస్, చిత్తూరు కాచిగూడ వెంకటాద్రి ఎక్స్ప్రెస్‌లను పుల్లంపేట రైల్వేస్టేషన్లో నిలిపేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఎంతోమంది వ్యాపారస్తులు, విద్యార్థులు, అధికారులు నాయకులు వివిధ పనుల నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుం దని ఈ రైళ్లు నిలుపుదల చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకాష్ రాజు, నగేష్ నాయుడు పాల్గొన్నారు

# కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

రాయచోటి, మేజర్ న్యూస్ ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 12న సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# ఎస్సై బాధ్యతలు చేపట్టిన రవీంద్రబాబు



లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన డి రవీంద్రబాబు . పెద్ద తిమ్మసముద్రం ఎస్సైగా పని చేసే లక్కిరెడ్డిపల్లెకు బదిలీ అయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని వారన్నారు

# ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



రాజంపేట, మేజర్ న్యూస్‌బీ రాజంపేటలో "ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్" సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎస్.జి. ఇనాయతుల్లా, అధ్యక్షులుగా ఎస్ఎండి కరీం, ఉపాధ్యక్షులుగా ఆర్ కే ఎస్ ఆదిల్, పి. ఆరిఫ్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సైజాన్, సహాయ కార్యదర్శిగా సయ్యద్ మసూద్, షేక్ మతిన్, కోశాధికారిగా షేక్ నిసర్, కార్యవర్గ సభ్యులుగా షేక్ షాహిద్, సయ్యద్ సలీం ఎన్నుకున్నారు.

# వక్స్‌బోర్డ్ ఆస్తుల సవరణ బిల్లును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

### ముస్లిం మత పెద్ద షేక్ సిరాజుద్దీన్



రాజంపేట, మేజర్ న్యూస్ వక్స్ బోర్డు ఆస్తుల సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని రాజంపేట ముస్లిం మత పెద్ద షేక్ సిరాజుద్దీన్ డిమాండ్ చేశారు. ఆదివారం రాజంపేట పట్టణంలోని "ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీసు "నందు జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాక్ బోర్డు బోర్డు చట్టంలో 114 సెక్షన్స్ ఉన్నాయని, వాటిలో 40 సెక్షన్లను సవరణ చేయాలని పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిందని తెలిపారు. ముస్లింలకు సంబంధించిన ఒక బోర్డు ఆస్తులు దేశంలో ఎక్కువగా ఉన్నాయనీ, ప్రస్తుతం వక్ఫ్బో ర్డ్ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటిని పరిరక్షించేందుకు ఎండోమెంట్ తరహాలో అధికారాలు ఇవ్వాల్సింది పోయి బోర్డుకు ఉన్న అధికారాలను కుదించే విధంగా బిల్లు ప్రవేశపెట్టడం సరైన విధానం కాదని ఆయన విమర్శించారు. వక్స్ బోర్డు ఆస్తుల సవరణ పేరుతో పార్లమెంట్లో ప్రవేశపెట్టి నిర్వీర్యం చేయడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ బిల్లును ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వాములైన తెలుగుదేశం పార్టీ అధినేత మరియు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ బిల్లును ఆమోదం పొందకుండా చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ఆమోదం పొందకుండా పార్లమెంట్ కమిటీకి పంపారనీ ,పార్లమెంటు కమిటీకి సిఫార్సు చేసింది టిడిపి వల్లనే జరిగిందని ఆయన వివరించారు. వక్స్ సవరణ చట్టం బిల్లును పార్లమెంట్ కమిటీకి పంపినందుకు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కి రాజంపేట ముస్లిం మత పెద్ద షేక్ సిరాజుద్దీన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ముస్లిం నాయకులు ఎస్ ముజాఫర్ అహ్మద్, ఇనాయతుల్లా, కరీం, మోసిన్ ఖాన్, షేక్ సైజన్, ఆదిల్, ఆరిఫ్ ఖాన్, సయ్యద్ మసూద్, షేక్ మతిన్, షేక్ ని సార్, షేక్ షాహిద్, సయ్యద్ సలీం, మహబూబ్ బాషా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మైదుకూరు పాత మున్సిపల్ కార్యాలయ ప్రాంగణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు కడప రోడ్డులో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని పాత మున్సిపల్ కార్యాలయంలోకి మార్చేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్న ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ప్రాంగణంలో రూములు నిర్మించి స్టాంప్ రైటర్లు జిరాక్స్ షాపులకు ఇచ్చే విధంగా నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ కమిషనర్కు ఆదేశాలు జారి చేశారు. పాత మున్సిపల్ కార్యాలయంలో చెడిపోయి ఉన్నా చెత్త సేకరించే వాహనాలను పంచాయతీ లకు ఇచ్చే వేసులుబాటు చేయాలని వాటిని అక్కడినుండి అడ్డు లేకుండా చూడాలని కమిషనర్ గారికి తెలియజేశారు.అదేవిధంగా మైదుకూరు పట్టణంలోని చికెన్, మటన్, ఫిష్ దుకాణాలన్నీ ఒకే చోట ఉండేలా (నాన్ వెజ్ మార్కెట్) సముదాయాన్ని ఏర్పాటు చేయాలని అనువైన ప్రాంతాన్ని పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏపీ రవీంద్ర, యాపరాల చిన్న మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనకు వెళ్ళిన వై వీయూ జంతు శాస్త్ర విద్యార్థులు




కడప వైవీ యూ మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర శాఖ విద్యార్థులు ఆ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ బి అను ప్రసన్న, అధ్యాపకుడు పి మరియదాసు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాను సందర్శించారు.నూతన విద్యా విధానం (ఎన్.ఇ..పి)-2020 నైపుణ్య ఆధారిత శిక్షణలో భాగంగా నెల్లూరు జిల్లా చుట్టు పక్కల ఉన్న విద్యార్థులు మైపాడు బీచ్ సమీపంలోని రెండు హెచరీలు. ఆక్వాఫాం సందర్శించి అక్కడ జలచర జీవులైన రొయ్యలు, చేపలు గుడ్డు దశ నుంచి పెరిగే విధానం గురించి ప్రత్యక్ష అవగాహన పొందారు. వివిధ రకాల చేపల, రొయ్యల నమూనాలను విద్యార్థులు సేకరించారు. హేచరీస్ లో పనిచేస్తున్న యోగి వేమన విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు డాక్టర్ పి హరినాధ రెడ్డి, వెంకటేశ్వర్లు, గంగాధర్ విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. క్షేత్ర పర్యటనకు అనుమతి ఇచ్చిన విశ్వవిద్యాలయ కులసచివులు ఎస్ రఘునాధ రెడ్డి, విభాగాధిపతి డా.వెంకట్రామిరెడ్డికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## రామాపురం తహసిల్దార్‌గా రామాంజనేయులు



రామాపురం మేజర్ న్యూస్: రామాపురం మండలం తహసీల్దార్ గా రామాంజనేయులు బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన తాసిల్దార్ బదిలీల భాగంగా రామాపురం మండలం తాసిల్దార్ గా నేను బాధితులు చేపట్టాలని విలేకరులకు తెలిపారు. మండలంలో భూ సమస్యలకు అధిక ప్రాధాన్యత కల్పించి రైతులకు ఎటువంటి సమస్య లు లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, గ్రామ సర్వేలు ఆయనకు పసుపు గుచ్చం అందజేసి స్వాగతం పలికారు

## జిల్లాకు అఖండ కీర్తి తెచ్చిన కుల శేఖర్

ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి




కడప కల్చరల్ మేజర్‌న్యూస్: తెలుగు నాటక రంగ చరిత్రలో మన జిల్లాకు అఖండమైన కీర్తినార్జించి పెట్టిన వారిలో పల్లేటి లక్ష్మీ కులశేఖర్ మొట్టమొదటివాడని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఆదివా రం ఉదయం కడప రాజీవ్ కల్చర్ క్లబ్బులో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో పల్లేటి లక్ష్మీ కులశేఖర్ సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. మొదట కుల శేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ నాటక కర్తగా, నటునిగా, దర్శకునిగా. ప్రయోక్తగా పల్లేటి సాధించిన విజయాలకు ఆయనకు వందలాది సన్మానాలు జరిగాయని, అయన ఎప్పుడు ఇంటి నిండా నందులే ం కానీ అన్నీ ఇబ్బందులే అంటూ ఉండేవారని అన్నారు. రచయితల సంఘం కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మా గురువు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పర్యవేక్షణలో యోగివేమన విశ్వవిద్యాలయంలో పల్లేటి రచనలు- ఒక పరిశీలన అనే అంశముపై నేను పరిశోధన చేసి డాక్టరేట్ తీసుకోవడం నిజంగానే నా అదృష్టమని,పరిశోధనా సమయంలో కులశేఖర్ నాకు ఎన్నో అమూల్యమైన విషయాలు చెప్పేవారని,ఆయనకు ఎన్ని ఇబ్బందులు ఎదురైన తెలుగు నాటక రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకత నిలుపుకున్నారని అన్నారు.కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాటాడుతూ కడపలో చిన్న నాటక రచయితగా ప్రారంభమైన ఆయన జీవితం సినిమాల వరకు వెళ్లిందని, ఆయన రాసిన మొదటి సాంఘిక నాటకం తపస్సు సినిమాగా వచ్చిందని అన్నారు. విశ్రాంత హిందీ అధ్యాపకులు కల్లూరు బాల ఎల్లారెడ్డి, జి సత్యరాజు, పి నారాయణ రెడ్డి,తపలిస్ట్ గంగయ్య, పీవీ కృష్ణయ్య పాల్గొన్నారు

## శాంతి భద్రతలను కాపాడుతా వల్లూరు ఎస్ఐ



వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపి శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని ఆదివారం వల్లూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎం.ఎన్ సంజీవ రాయుడు అన్నారు, ఈయన కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలకు తావు ఉండదన్నారు, అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతుంటే సమాచారం ఇవ్వాలన్నారు, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఘర్షణలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

## ఇసుక రవాణా, పట్టించుకోని మండల అధికారి



కడప సిటి మేజర్ న్యూస్ : తన క్రింది స్థాయి ఉద్యోగులను వేధించడం మండల అభివృద్ధి అధికారికి తగదని సామాజిక కార్య కర్త బి హరికృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తాను జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పర్యటించి తన దృష్టికి వచ్చిన విషయాలపై న్యాయ పోరా టం చేస్తానని చెప్పారు ఇందులో భాగంగా ఇటీ వల పెండ్లిమర్రి మండల అభివృద్ధి అధికారి పై వచ్చిన పలు ఆరోపణలను ఆయన మీడియాకు తెలిపారు. ఇసుక రవాణా,పంపిణీకి సమయ పరిమితి లేకుండా కొంత మంది రాత్రి పగలు ఇసుకను తరలిస్తున్నా పట్టించు కోవడం లేదని చెప్పారు.తన కార్యాలయంలో బినామీ పేరుతో సొంత వాహనం పెట్టి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకోవడం జరుగుతోందని చెప్పారు. మహి ళలను వేధింపులకు గురి చేయడం తగదన్నారు. సిబ్బందికి ఆరోగ్యం సరిగా లేక పోయినా సెలవు ఇవ్వకుండా డ్యూటీ చేయాలని బెదిరించడం తగదని అన్నారు. ఇప్పటికైనా తన కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల మానవతా దృకృథంతో చూడాలని కోరారు లేకపోతే పై అధికారులకు పిర్యాదు చేయాల్సి ఉంటుందని చెప్పారు.

# శ్రీరామ ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

రాజు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కుడుములూరు వద్ద ఎత్తిపోతల పథకాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న శ్రీరామ ఎత్తిపోతల పథకం రైతులకు ఉపయోగంగా లేకపోవడంతో టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక మండల రైతులకు చెరువు నీరు అందించాలని పెద్ద ఎత్తున వినతులు వినిపించాయని,జిల్లా కలెక్టర్ కలిసి సమస్యను వివరించగా తక్షణమే స్పందించి అవసరమయ్యే నిధులను మెయింటెనెన్స్ కు కావలసిన ఏర్పాట్లను చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఈసందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా ఒంటిమిట్ట చెరువు నీరు లేక ఎడారిలా కనబడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,కోదండ రామాలయానికి వచ్చే భక్తులు అవసరాలకు నీరు లేక ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపడుతున్నారని త్రాగునీటికి మండలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి నీరు నింపడం ద్వారా ప్రత్యక్షంగానో,పరోక్షంగానో రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఒంటిమిట్ట చెరువుకు నీరు అందించేందుకు నిదుర మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే పనులు చేపట్టి రైతులకు నీరు అందిస్తామన్నారు.వైకాపా ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.శ్రీరామ ఎత్తిపోతల పథకానికి నిధులు



మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ కి,ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎత్తిపోతల పథకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు యువనేత నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్బుగా అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ రాష్ట్ర కల్లుగీత కార్మిక డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ, మామిళ్ళ ఈశ్వరయ్య, అడ్వకేట్ రామదాసు, బిల్లా లక్ష్మీనరసయ్య, పామూరు సుబ్రమణ్యం, రేవుల బాల మునయ్య, శివారెడ్డి డాక్టర్ శివకుమార్ బొడగల చంద్ర సుభాన్ భాష తదితర టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 18న ఆర్యవైశ్య సభ వార్షిక సర్వసభ్య సమావేశం

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకాపరమేశ్వరి దేవి (అమ్మవారిశాల) ఆలయంలో ఈనెల 18వ తేదీ ఆదివారం ఆర్యవైశ్య సభ ప్రొద్దుటూరు 134వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సభ ప్రొద్దుటూరు అధ్యక్షులు బుశెట్టి రామ్మోహనరావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండా లో పేర్కొన్న అంశాలతో పాటు, ఇతర ముఖ్యమైన అంశాలపై చర్చ సాగుతుందని వివరించారు. కావున ఆర్యవైశ్య సభ ప్రొద్దుటూరు సభ్యులు, కులబాంధవులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## నేడు మహల్ లో ఉరుసు ఉత్సవం

కలికిరి మేజర్ న్యూస్ : కలికిరి మండలంలోని మహల్ లో సోమవారం సాయంత్రం హజరత్ సయ్యద్ షా మహమూద్ బాష బుఖారి ఖాదరి షహామీరి సాహెబ్ వారి ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆస్థాన పీఠాధిపతి వర్గ సభ్యులు డాక్టర్ మొహమ్మద్ రియాజ్ బాషా బుఖారీ సాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం ఖురాన్ గ్రంథ పారాయణం, భక్తి గీతాలాపన, రాత్రి గురువు సమాధిపై చాదర్ సమర్పించి ఫాతిహా ప్రార్థనలు జరుగుతాయని వివరించారు. రాత్రి ధార్మిక ఉపన్యాసాలు ఉంటాయని, ఈ ఉత్సవాల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ మత గురువులు, భక్తులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఉరుసు ఉత్సవాల్లో స్థానిక ప్రజలు కూడా పాల్గొనాలని కోరారు.

# దళిత గిరిజన హక్కులు మానవ హక్కులు



పీలేరు మేజర్ న్యూస్ నూతనంగా ఏర్పడిన దళిత గిరిజన హక్కుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో యమ్.యమ్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా నక్క వెంకటరమణను, పీలేరు మండల అధ్య క్షునిగా చీకటిపల్లి. మల్లికార్జునను పీలేరు నియోజక వర్గ డివిజన్ కార్య దర్శి గా పల్లం నారాయణను ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు నక్క వెంకటరమణ మాట్లాడుతూ దళిత, గిరిజన, బీసీ, మైనారిటీలలోని భూమిలేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ మిగులు భూములు చాలా దళితవాడలలో స్మశానవటికలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు కావున వీటినన్నింటిని ఇప్పిస్తారని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. మండల అధ్య క్షులు చీకట్పల్లి. మల్లికార్జున మాట్లాడుతూ దళితుల పట్ల జరుగుతున్న దాడులను కండిస్తూ దళితులపై జరుగుతున్న అన్యాయాలను ఇక మీదట సహించేది లేదని ముక్త కంఠంతో పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగా పోరాటం చేస్తామని తెలిపారు. సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నారాయణ రాయలసీమ రిజనల్ కన్వీనర్ చీకటిల్లి రామంజులు, గౌరవ సలహాదారులు గుండ్లూరు జయరామచంద్రయ్య జిల్లా కార్యదర్శి మద్దెల రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డమ్మ మండల నాయకులు మోహన్ బాబు, వ్యవసాయ కూలీ వృత్తి దారుల యూనియన్ డిస్ట్రిక్ సెక్రెటరీ బండి పార్వతి , జిల్లా కార్యదర్శి పచికాపల్లి సారదా సభకు హాజరయ్యారు.

## జనసేన విజయం వెనక అందరి కృషి





రైల్వే కోడూరు మేజర్ న్యూస్ జనసేన పార్టీ అభ్యర్థి విజయం వెనక మా అందరి కృషి ఉందని జనసేన సీనియర్ నాయకులు సాదు శివరామయ్య, ముద్దపోలు సభాపతి, ముత్యాల కిషోర్, ముద్దపోలు రామసుబ్బయ్యలు తెలిపారు. ఆదివారం రైల్వేకోడూరు సిద్దేశ్వర కళ్యాణ మండపంలో జనసేన సామాన్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా జనసేనా పార్టీలో ఉంటూ పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ఎన్నో కష్టాలు, నష్టాలు, కేసులు, బెదిరింపులు తదితరవాటిని ఎదుర్కొంటూ వచ్చామని తెలిపారు. గత ఎన్నికలలో రైల్వే కోడూరులో ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించడంలో కీలకంగా వ్యవహరించామన్నారు. పార్టీలో కొందరు 5 మండలాలలో సామాన్య జనసేన కార్య కర్తలను పార్టీలో కొందరు నాయకులు విస్మరిస్తున్నారని ఆరోపించారు. చాలామంది సీనియర్లను పక్కన పెట్టారని విమర్శించారు. రైల్వే కోడూరు లో జరుగుతున్న రాజకీయ తథంగాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోవడం తధ్యమన్నారు. పార్టీ కోసం జెండాలు మోసి అహర్నిశలు కృషి చేశామన్నారు. పార్టీలో ఉన్న ఆ నలుగురు తోనే అభ్యర్థి విజయం సాధించాడా అని ప్రశ్నించారు. జనసేన పార్టీలో ఎన్ని అవమానాలైనా ఎదుర్కొని పార్టీ కోసం నిరంతరంగా పనిచేస్తామన్నారు. అభ్యర్థి విజయం కోసం ఎన్నికల సమయంలో వ్యాపారాలను పక్కనపెట్టి ప్రచారం వేగవంతం చేశామన్నారు. అన్ని వర్గాలను బలుపుకొని ముందుకుపోయి అభ్యర్థి విజయం కోసం పాటుపడ్డామని గుర్తు చేశారు. జనసేన పార్టీలో ఆ నలుగురిని ప్రామాణికంగా తీసుకొని రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. పార్టీ నిర్మాణానికి కార్యకర్తలే కీలకంగా ఉంటారని, నాయకులు వస్తుంటారు పోతుంటారని తెలిపారు. సామాన్య కార్యకర్తలపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఆ నలుగురు నాయకులు తప్పుడు సంకేతాలు పార్టీకి పంపిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. రైల్వే కోడూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డిలకు తాము వ్యతిరేకం కాదని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నల్లంశెట్టి యానాదయ్య బాలిశెట్టి హరికృష్ణ, ఉత్తరాది శివకుమార్, మారెళ్ళ సుబ్బరాయుడు, దాసరి వీరేంద్ర, నగరిక మహేష్, పగడాల మని ప్రసాద్, సవరం సాయి తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి భక్తులకు తాగునీటి సౌకర్యం

### ఆర్ఓ ప్లాంట్ ప్రారంభించిన సీఐ మద్దెయ్య ఆచారి





రాజంపేట, మేజర్ న్యూస్ గంగమ్మ తల్లి భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించడం పుణ్యదాయకమని అర్బన్ సీఐ మద్దెయ్యయాచారి కొని యాడారు. భక్తుల కొంగు బంగారమైన బలిజపల్లి గంగమ్మ తల్లి వద్ద 60 వేల రూపాయలతో కృష్ణ చైతన్య అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో త్రాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ ఆర్ ఓ ప్లాంట్‌ను ఆదివారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐ మద్దయ్య ఆచారి ప్రారంభించారు. అనంతరం ఆ మంచినీటిని ఆయన త్రాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు దాహార్తిని తీర్చేందుకు కృష్ణ చైతన్య అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయటం శుభ పరిణామం అన్నారు. మండల పరిధిలో దేవాలయాల వద్ద ఇప్పటికీ 12 ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయటం ఎంతో ఆనందదాయకముని కొనియాడారు. ఇక్కడ 13వ ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయటం శుభసూచకం అన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నంతలో సేవ చేసి పరులకు ఉపయోగ పడాలని కోరారు. కృష్ణ చైతన్య అన్నదాన ట్రస్ట్ అధ్యక్షులు ఇండ్లూరు వజ్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భక్తుల కోసం ఆలయాల వద్ద అన్నదానం కార్య క్రమాలు నిర్వహించడంతోపాటు ఆరో ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం రావడం తమ పూర్వ జన్మ సుకృతం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి వై.నాగేశ్వర్ నాయుడు, ఎస్ కృష్ణయ్య, ఐ. నరసింహా రెడ్డి, ఐ. రామ్మోహన్ రెడ్డి, ఎం. నరసింహారెడ్డి, ఎన్ రవీంద్రారెడ్డి, కె.దాము ఆచారి, బోనం రమణ, కెఎంఆర్ రెడ్డయ్య, గుగ్గిళ్ళ రెడ్డి ప్రసాద్, ఎస్ రమణయ్య పాల్గొన్నారు.

## ఎస్ఎంసీ కమిటీల ఎంపిక హర్షణీయం

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలో నీరుగట్టు వారిపల్లి వివేకా నంద హైస్కూల్, కోళ్లబైలు -2 పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎంపిక ప్రక్రియ దిగ్విజయం చేయడంపై ఎమ్మెల్యే షాజ హాన్ బాషా హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,రాటకొండ శ్రీనివాసులు నాయుడులను ఆదివారం ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో భాగంగా నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యేకి వారు పరిచయం చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఎస్ఎంసి కమిటీలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి,విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి సీఎం చంద్ర బాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎంసీ కమిటీలను నియమించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి ఎస్ఎంసీ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు మహర్దశను సంతరించు కుంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎస్ఎంసి కమిటీల ఎంపికకు విశేషకృషి చేసిన టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట్రమణా రెడ్డి,ఆదినారాయణ తదితరులకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



రాజంపేట, మేజర్ న్యూస్: ఆర్టీసీలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజుకు రాజంపేటలోని ఆయన కార్యాలయంలో ఆదివారం వినతి పత్రం అందజేశారు. స్పందించిన యల్లటూరు ప్రభుత్వ అధికారులతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా వైస్‌ప్రెసిడెంట్ సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# మునిగోపాలకృష్ణ సేవలకు వరించిన మరో అవార్డు

### ఎన్టీఆర్ లెజెండరీ నంది అవార్డు ప్రదానం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రవీంద్ర భారత ఆడిటోరియంలో శనివారం జాతీయస్థాయి అవార్డులు ప్రధానోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎన్.సరోజమ్మ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన వారికి రాష్ట్రస్థాయి మరియు జాతీయ స్థాయిలో అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణానికి చెందిన ఏ.పి.సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షలు ఎన్.ముని గోపాలకృష్ణ చేసిన సేవలకు గుర్తించి జాతీయస్థాయి ఎన్టిఆర్ లెజెండరీ నంది అవార్డును అందజేశారు. తెలంగాణ ఎమ్మెల్యే శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. తెలంగాణ రాష్ట్ర బిసి కమిటి చైర్మన్ వక్ల పురం కృష్ణయ్య,సినీ నిర్మాత, దర్శకులు సత్య వెంకట ప్రసాద్, డాక్టర్ సరోజనమ్మ,సినీ కథానాయకి ఫరీదా జాన్, హీరో నరేంద్ర సంయుక్తంగా నంది అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎన్.మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ ఉత్తమ సీనియర్ సిటిజను గా జాతీయి స్థాయిలో ఎంపిక చేసి అవార్డు అందించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఈ అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఎన్టీఆర్ లెజెండరీ నంది అవార్డును మునిగోపాలకృష్ణ, ధనలక్ష్మి దంపతులు సంయు క్తంగా అందుకున్నారు. వారికి పుష్పగుచ్ఛం అందించి, జ్ఞాపిక, ప్రసంసా పత్రం, నంది అవార్డుతో సన్మానించారు. మునిగోపాల కృష్ణ ఎన్టిఆర్ లెజెండరి నంది అవార్డును అందుకోవడాన్ని పురస్కరించుకొని గొల్లపూడి తిరుపతిరావు, ప్రొఫసర్ శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు మునిరత్నమయ్య, కార్యదర్శి కరుణా కర్, కోశాదికారి ఉస్మాన్‌సాహెబ్, జగన్‌మోహన్, కృష్ణమూర్తి అభినందించారు.

## ఏపి ఎండిసి మైనింగ్ ఎగుమతులు పునరుద్ధరించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుల వి. వెంకటేశ్వర్లు డిమాండ్



రాజంపేట. మేజర్ న్యూస్ స్థానిక సీపీఎం కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓబులవారిపల్లె మండలం మంగంపేట మైనింగ్ మైనింగ్ నందు పెద్ద ఎత్తున గత ప్రభుత్వంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను సస్పెండ్ చేస్తూ మరోపక్క అదే మైనింగ్లో మరో కొంతమంది అవినీతి ఆరోపణలు పైన చర్యలు తీసుకోవడానికి గత మూడు నెలల నుండి మైనింగ్ తవ్వకాలుగాని అన్నింటిని నిలిపివేసి కార్మికుల యొక్క జీవితాలను పొట్ట పొట్ట వద్దని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కొనరాలోచన చేసి మైనింగ్ తవ్వకాలను ప్రారంభించి వాటినే ఎక్స్పోర్ట్ చేయ డంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు స్థానికంగా ఉన్నటువంటి అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే ఎక్స్పోర్ట్ చేసి కార్మికులకు న్యాయం చేస్తామని అధికారులు చెబుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడిన అధికారుల పైన చర్యలు తీసుకోండి దాదాపు 800 టిప్పర్లు డ్రైవర్లు , క్లీనర్లు, పెట్రోల్ బంకులు, వెల్డింగ్ వర్కర్స్, చిన్న చిన్న కిరాణా కొట్టులు వారందరూ కూడా ఉపాధిని లేక విలవిలలాడుతున్న పరిస్థితిన్నారు. వెంటనే మైనింగ్ ఎక్స్పోర్ట్కు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని వారన్నారు లేని పక్షంలో కార్మికుల అందరిని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు, నరసింహ పాల్గొన్నారు.

# బి .మఠం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారి మఠం మండల నూతన ఎస్సైగా చంద్రశేఖర్ ఆదివారము బి మఠం పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టినరు గత ములో ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై విద్యా సాగర్ కొండపురము పోలీస్ స్టేషన్ బదిలీ అయ్యారు తాళ్ల పొద్దుటూరు నుంచి సాధా రణ బదిలీతో రావడం జరిగింది ఆదివారం ఉదయం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని దర్శించు కున్నారు. వీరికి మఠం యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాద లు అందజేశారు అనంతరం పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి శ్రీ దత్తాత్రేయ స్వామివారిని కలిశారు సందర్భంగా ఆయనను సన్మానించారు. అనంతరం జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారిని దర్శించు కున్నారు. అనంతరం శ్రీ ఈశ్వరి దేవి మఠం పీఠాధిపతి శ్రీ వీర శివకుమార్ స్వామివారిని కలిశారు. ఈ సందర్భంగా వారికి అమ్మవారి ఫోటోను అందజేశారు. పోలీసుల బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు



చెన్నూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండపేట గ్రామ సమీపంలోని బ్రిడ్జి వెనకాల (లోపల బయట) పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఇంచార్జి సీఐ టీ.నారాయణ యాదవ్ తెలిపారు.విశ్వసనియ సమాచారం మేరకు ఆదివారం సిబ్బందితో దాడి చేసి పేకాట రాయుళ్లను పట్టుకుని వారి వద్ద నుంచి రూ.3320 నగదుతో పాటు పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.వారి పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# తోటల వద్ద కేబుల్ చోరీ జరిగిన పట్టించుకోని పోలీసులు



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని మురారి చింతల మరియు దిగువపల్లి గ్రామాలలో పోయిన శనివారం పట్టపగలే 8 మందివి రైతు తోటల వద్ద కేబుల్ కట్ చేసి ఎత్తుకు వెళ్ళిన దొంగలు, పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చామన్నారు.మళ్లీ ఈ శనివారం రాత్రి10 మంది రైతులవి తోటల వద్ద కేబుల్ కట్ చేసుకుని ఎత్తుకు వెళ్ళిన దొంగలు, వారంలో రెండు సార్లు అదే రైతుల వి తోటల వద్ద కేబుల్ దొంగతనాలు రెండుసార్లు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన ఫలితం లేదని రైతులు వాపోతున్నారు. పోయిన శనివారం ఈ శనివారం కలిపి కేబుల్ విలువ లక్ష రూపాయలు నష్టం వాటిలిందని రైతులు అన్నారు. ఒక్కసారైనా పోలీసులు ఆ దొంగలను పట్టుకుని కఠినంగా చర్యలు తీసుకుంటే ఇంకోసారి ఎలా దొంగతనాలకు పాల్పడరని రైతులు అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇలాంటి చర్యలు జరగకుండా చూడాలనిరైతులు అన్నారు. కేబుల్ నష్టపోయిన రైతులు వెంకటేశ్వర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, నారాయణరెడ్డి,నాగేందర్ రెడ్డి, దిగువపల్లి రైతులు, రామానుజన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, నారపరెడ్డి,

# నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సిపిఐ దశల వారిగా పోరాటంకి సమయత్తం

### ఏరియా కార్యవర్గ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర




కమలాపురం, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సర్వరాయ సాగర్ పంట కాలువలు పూర్తి చేసి చివరి ఆయక ట్టుకు నిరంతరం నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని గాలేరు నగరి సృజన స్రవంతి రెండవ దశ పనులను వేగవంతంగా పూర్తి చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. ఆది వారం స్థానిక కమలాపురంలో ఏర్పాటు చేసిన సిపిఐ కమలాపురం నియోజ కవర్గ కార్యవర్గ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర,జిల్లా కార్య వర్గ సభ్యులు గుంటి వేణుగోపాల్, ఎన్ విజయలక్ష్మి, కే.సి.బాదుల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై సిపిఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటానికి సమయతమవుతున్నామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్డీఏ కూటమి కమలాపురం నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి పెం డింగ్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని వారన్నారు.సర్వరాయ సాగర్ ప్రాజెక్టుకు ఏళ్ల తరబడి పనులు నడుస్తున్న గత పాలకుల నిర్లక్ష్యానికి నిలు వుటద్దంగా ఉందన్నారు. అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా గండికోటలో సర్వరాయ సాగర్ ప్రాజెక్టులో జలకళ ఉట్టిపడుతున్న ఆయకట్టు రైతాంగానికి గుక్కెడు నీరు కూడా ఇవ్వలేని స్థితిలోకి వెళ్లిపోయారని ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సర్వరాయ సాగర్ ప్రాజెక్టు పంట కాలువలను పూర్తి చేయాలన్నారు.స్థానిక శాసనసభ్యులు అసెంబ్లీలో లేవనెత్తిన సర్వరాయ సాగర్ విషయాన్ని ప్రభుత్వం చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి నిధులు కేటాయించి త్వరగా పంట కాలువలను పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ మాసంలో సర్వరాయ సాగర్ ప్రాజెక్టుకు కృష్ణా నది జలాలు గండికోట ప్రాజెక్టు ద్వారా రానున్న నేపథ్యంలో పంట కాలువలు పూర్తి కోసం సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మూడవ వారంలో ఆయకట్టు రైతాంగంతో కలిసి కడప కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించనునట్లు తెలిపారు.

# పోరుమామిళ్లలో సినీతార హెబ్బా పటేల్ సందడి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని బద్వేల్ రోడ్డు హీరో షోరూం ఎదురుగా సింగం ఫ్యాషన్స్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో సినీ తార హెబ్బా పటేల్ సందడి చేశారు. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం చేసి అనంతరం ఆమె మాట్లాడుతూ షాపింగ్ మాల్‌లో అన్ని వర్గాల వారికి ధరలు అందుబాటులో ఉన్నాయన్నారు. షాపింగ్ మాల్ దేవుని ఆశీస్సులతో దినది నాభివృద్ధి చెందాలని ఆమె కోరారు. హెబ్బాపటేల్ ను చూసేదానికి మరియు సెల్ఫీల కోసం యువత మహిళలు ఎగబడ్డారు. షాపింగ్ మాల్ పిల్లలకు, మహిళలకు, మగవారికి సంబంధించి సరికొత్త డిజైన్లతో ప్రారంభించడం జరిగిందని మల్లేశ్వర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి లు తెలిపారు. పోలీసులు ఎలాంటి సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మైదుకూరు డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజేంద్రప్రసాద్.



మైదుకూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన డీఎ స్పీల బదిలీలు భాగంగా మైదుకూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా రాజేంద్రప్ర సాద్ ఆదివారం ఉదయం బాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లా డుతూ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్య కలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సాధిస్తానని తెలిపారు.

# ఘనంగా అలంకార చిత్రం పుస్తకావిష్కరణ

### డాక్టర్ నరాల రామారెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూ: చిత్ర సాహితీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో అలంకారం వేంకటరమణరాజు రచించిన చిత్ర కవితా సౌరభం- అలంకార చిత్రం గ్రంథావిష్కరణ ఆదివారం స్థానిక జార్జి కారనేషన్ క్లబ్ లో జరిగింది. అవధానకవి డాక్టర్ నరాల రామారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు విద్వాన్ బురుజు ముని స్వామి, పుల్లూరు మాతయ్య పుస్తకాన్ని ఆవిష్కరించి అలంకారం వేంకటరమణరాజు కృషిని అభినందించారు. సభాధ్యక్షుడు నరాల రామారెడ్డి మాట్లాడుతూ అలంకారాలు శబ్దాలంకారాలు, అర్థాలంకారాలని రెండు రకాలుగా ఉన్నాయని, ఆ అలంకారాలను ప్రయోగించడంలో మన ప్రాచీన కవులు అనేక చిత్రవిచిత్రమైన విన్యాసాలు చేశారని, అటువంటి చమత్కార విన్యాసాలతో కూడిన పద్యాలను గ్రంథాలను పరిశోధించి, వివిధ భాషల్లోని అలంకారం చిత్రాలను ఒకచోటకు చేర్చి అలంకారచిత్రం పేరుతో అలంకారం వేంకటరమణరాజు భావితరాలకు అందించారని, ఆయన కృషి వెలకట్టలేనిదని అభిప్రాయపడ్డారు. పుస్తక సమీక్షకులు భూతపురి గోపాల కృష్ణ శాస్త్రి మాట్లాడుతూ అలంకారాలను ప్రయోగించడంలో మన ప్రాచీన కవులు అత్యద్భుతమైన ప్రతిభా పాటవాలను ప్రదర్శించారని, వేలసంఖ్యలో పద్యాలను పరిశోధించి అలాంటి చిత్రవిచిత్రమైన పద్యాలను సేకరించి ఈ పుస్తకాన్ని అలంకారం వేంకటరమణరాజు రూపొందించారని అభినందనలు తెలియజేస్తూ పుస్తకాన్ని సమీక్షించారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబు మాట్లాడుతూ రమణరాజు నిత్య సాహిత్య కృషీవలుడని, ఆయన పరిశోధన అమూల్యమైనదని అభిప్రాయపడ్డారు. ప్రముఖ హిందీ అనువాదకులు కొమ్మి శెట్టి మోహన్ మాట్లాడుతూ వివిధ భాషల్లోని ప్రాచీన సాహిత్యం లో ఉన్న అలంకారాలను అన్వేషించి ప్రచురించి భావితరాలకు అమూల్యమైన కానుకను అందించిన గొప్ప పరిశోధకుడు రమణరాజు అని అభిప్రాయపడ్డారు. ప్రముఖ కథా రచయిత దాదా హయాత్ మాట్లాడుతూ వందల పుస్తకాలను సేకరించి, చదివి అందులోని చిత్రవిచిత్రమైన అలంకారాల ప్రయోగాలను తెలుగు సాహితీలోకానికి అందించిన సాయితీవేత్త రమణరాజు అని పేర్కొన్నారు. తెలుగు భాషోపాధ్యాయుడు సాయిప్రసాద్ మాట్లాడుతూ ప్రాచీన గ్రంథాలలోని క్లిష్టమైన అలంకార విషయాలను సరళంగా మార్చి పండ్లరసంలా తయారుచేసి సాహిత్యాభిమానులకు అందించిన ఘనత వేంకట రమణరాజు పుస్తకం లో కనిపిస్తుందని పేర్కొన్నారు. గ్రంథ రచయిత వేంకట రమణ రాజు, ఇందిర దంపతులను సంస్థ నిర్వాహకులు విజయకుమార్ , ఆదిత్య కుమార్, వసంతకుమార్, వారి కుటుంబ సభ్యులు, సాహితీవేత్తలు ఘనంగా సత్కరించారు. చిత్ర సాహితీ పురస్కారం -2024 చలంకోట బురుజు మునస్వామి ఛందశ్చక్రవర్తి గారికి, పుల్లూరు మాతయ్య చిత్రకవిచిత్తూరు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు కొత్తపల్లి శ్రీను, జింకా సుబ్రహ్మణ్యం, సాధు గోపాల కృష్ణ, కాశీవరపు వెంకటసుబ్బయ్య,పల్లా కృష్ణ, పల్లా రామారావు,మామిళ్ళ లోకనాథం, మోహన్ రెడ్డి,గుండా వేంకట సహదేవుడు, చంద్రశేఖర రెడ్డి , సాహిత్యాభిమానులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదల భూములపై పోరాటం




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో భూ దందాలు ఎక్కువైపోయాయని అన్నారు రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాల్లో కూడా వైసిపి నాయకులే భూ దందాలు ఎక్కువ చేశారని అన్నారు దళితుల భూములను మరియు ప్రభుత్వ భూములను ఖద్దర్ బాబులు కబ్జాలు చేసి లక్షల కోట్లు డబ్బులు దోసుకున్నారని అన్నారు. రాజకీయ బడా నాయకులు రెవెన్యూ యంత్రాంగాన్ని చేతల్లో పెట్టుకొని వాగులు,వంకలు, గుట్టలో, కోనలు, ప్రభుత్వ భూములు,ఇరిగేషన్ భూములు ఎక్కడ ఉన్నా కూడా ఆ భూములను రెవెన్యూ అధికారుల ద్వారా గుర్తించి వాటిని కబ్జా చేసి రాత్రికి రాత్రి ముళ్ళ తంతు తీసి సదును చేసి వేల కోట్లు రూపాయలు దోచుకొని దళితులు, పేదవారి కడుపులు కొట్టారని అన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను దోచుకొని రాత్రికి రాత్రి రెవెన్యూ రికార్డులను మార్చి దొంగ ఆన్లైన్లోనూ చేయించుకొని రిజిస్టర్ కార్యాలయంలో కూడా దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకొని లక్షల కోట్లు డబ్బులు దోచుకొని అవినీతి బయటపడకుండా రాత్రికి రాత్రి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని కూడా కాల్చిపడేసిన కబ్జాదారుల పై ఇంతవరకు గుర్తించి చర్యలు తీసుకోలేదని అన్నారు ఇప్పుడు ఉన్న ప్రభుత్వం విచారణ చేస్తామని చెప్పి ఎన్ని రోజులు గడిచిన కూడా విచారణ చేసి నిందితులను అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహించడం అనేది మంచి పద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు కోసం పేద రైతుల కోసం. నిరుపేద అయినటువంటి వారికోసం.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎల్లప్పుడూ వాళ్ళ వెంట ఉండి నిత్యం పేదల ప్రజలు కోసమే పని చేస్తున్నాదని అన్నారు .ఇప్పుడు అన్నమయ్య జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో కూడా భూకబ్జాలు జరిగినటువంటి అవినీతి అక్రమాల సంబంధించి రికార్డులను ఈనెల 20వ తేదీన విజయవాడ రాష్ట్ర సదస్సు కార్యక్రమం ద్వారా అక్కడికి నష్టపోయిన రైతులను అందరిని కూడా అన్ని ఆధారాలతో జతకట్టి రావాలని రైతులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వాన్ని మోసం చేసి కోట్ల రూపాయల దోచుకున్న వారిని శిక్షించేంత వరకు పోరాడుతామని హెచ్చరిక చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పందు గోల మణి. సిపిఐ కోడూరు మండల సహాయ కార్యదర్శి గంగాపూర్ తేజ్ కుమార్. ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

# కార్యదర్శులకు అక్షయపాత్ర అంగళ్ళు పంచాయతీ

కురబలకోట, మేజర్ న్యూస్ : కురబలకోట మండలంలోని అంగళ్ళు గ్రామపంచాయతీ కార్యదర్శులకు అక్షయపాత్రగా మారింది.దోచుకున్నోళ్లకు దోచుకున్నంత అన్న చందంగా ఉంది.మునుపటి కార్యదర్శులనుంచి ఎం.టి.జి.ప్రసాద్ దగ్గరనుండి నేటి కార్యదర్శి శేషగిరి కుమార్ వరకూ అదే ఆనవాయితీ నడుస్తుంది.మునుపటి కార్యదర్శి సంతాగేట్లు మొదలు మార్కెట్ గేట్ వరకూ ఏంటో దోచేసాడని ఒక్కటొక్కటిగా వెలుగు చూస్తున్నాయి.ఇంటి అప్రూవల్ నుండి నీటి కనెక్షన్ వరకూ దోచింది దోపిడీగా చేశారని ప్రజలు చెప్తున్నారు.కొళాయి కనెక్షన్ కోసం అధికారికంగా తీసుకోవాల్సినదానికంటే అధికంగా పది రేట్లు వసూలు చేసేవారని అంటున్నారు.అప్రూవల్ లో కూడా అదే చందనంగా వ్యవహరించేవాడని ప్రజలు చెప్తున్నారు.ఏ పార్టీ నాయకులు వచ్చినా అతడే ఈ గ్రామపంచాయతీలో ఉంటూ నీకేమికావాలో నేను చూసుకుంటానంటూ ప్రలోభ పరచే వాడని అంటున్నారు. దీంతోనే కార్యదర్శిగా ఎక్కువకాలం అంగళ్లులోనే పనిచేశారని అన్నారు.అంగళ్ళు పంచాయతీకి అందనంత ఆదాయం వస్తుండడంతో ఆయన అక్షయపాత్రలా వాడుతున్నడని అంటున్నారు. దీనిగురించి అడిగినా మీకేమికావాలో చెప్పండంటూ ప్రలోభ పరచే వాడని అంటున్నారు. మేము మానవులం తప్పులు చేస్తుంటాం అంటూ నాయకులను,పై అధికారులను లోబరచుకునేవాడని అంటున్నారు.అంగళ్లును అక్షయపాత్రలా వాడుకున్న వారిలో ఆయన ముందువరుసలో ఉంటాడని అంటున్నారు.అదే దారిలో ఇప్పటి కార్యదర్శి కూడా ఉంటున్నాడని ప్రజలు అంటున్నారు.రకరకాల పనులపై వచ్చే ప్రజలనుండి మామూళ్లు వసూలు చేస్తూ నీకింత నాకింత అన్న చందంగా ఉంటున్నాడని అంటున్నారు.పై అధికారులు పట్టించుకోకపోవడం, వారినికూడా ప్రలోభాలకు గురిచేయడమే అని ప్రజలు చెప్పుకుంటున్నారు. దీనిపై మునుపటి కార్యదర్శి,ప్రస్తుత కార్యదర్శులపై కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు చెప్తున్నారు.

# చంద్రన్న దుకాణాలకై ఎదురు చూస్తున్న మందు బాబులు



కె.వి పల్లి మేజర్ న్యూస్ నారా చంద్రబాబునాయడు ముఖ్య మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మందుబాబులకుఆశలు చిగురించాయి. గత ఐదు సంవత్సరాల పాలనలో కల్తీ మద్యం తాగి ఎంతోమంది మృతి చెందారు. కొంతమంది ఆసుపత్రి పాలయ్యారు. రకరకాల బ్రాండ్లు పేరుతో నాసిరకం మద్యం అధిక రేట్లతో విక్రయిస్తున్నారు. అనేక నిబంధనలు గ్రామానికి దూరం గా మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు అలవాటు ఉన్న వాళ్లు తప్పనిసరిగా అక్కడికి వెళ్లి తాగుతున్నారు. గత ప్రభుత్వం మద్యం దుకాణా లను అంచెలంచెలుగా తగ్గిస్తానని హామీ ఇచ్చింది. ఆయనను ఇంతవరకు తగ్గించలేదు చీప్ లిక్కర్ కోటర్ బాటిల్ 135 రూపాయలకు అమ్ముచున్నారు. గత ప్రభుత్వంలో ఇది బాటిల్ 70 రూపాయలకు అమ్మారు టిడిపి ఎన్నికల ప్రచారంలో మద్యం పాలసీని గురించి చంద్రబాబు మాట్లాడలేదు ముఖ్య మంత్రిగా అయిన తర్వాత మద్యం పాలసీని మారుస్తానని తక్కువ ధరకే నాణ్య మైన మద్యం సరఫరా చేస్తామని చెప్పారు,ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి50 రోజులు కావస్తున్నది, పాత పద్ధతిలోనే మద్యం వ్యాపారం జరుగుతున్నది వీలైనంత త్వరగా మద్యం దుకాణాలను ప్రవేశపెట్టి నాణ్యమైన మద్యం ను తక్కువ ధరకు ఎప్పుడు ఎప్పుడు ఇస్తారు అని మందుబాబులు ఎదురుచూస్తున్నారు.

# క్యాన్సర్ భాదితుల కోసం హెల్పింగ్ మైండ్స్‌చే విగ్గులు ఆవిష్కరణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : హెల్పింగ్ మైండ్స అండ్ హోప్ ఫర్ లైఫ్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలని కేశాలు దానం చేసిన వారి కేశాల నుండి విగ్గులు తయారు చేసి నవి డిఎస్పీ దర్బార్ కొండయ్య నాయు డు చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా డిఎస్పీ దర్బార్ కొండయ్య నాయుడు మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలని తమ తమ పరిధిలో చదువుతో పాటు సేవా కార్యక్రమాలు కూడా చేయాలని ఆకాంక్షించారు. హెల్పింగ్ మైండ్స వ్యవ స్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ హెల్పింగ్ మైండ్స ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితుల కోసం 56 మంది కేశాలు దానం తమ గొప్ప మనస్సుని చాటుకున్న మహిళలు, చిన్నారులు, అమ్మాయిలకు కృతజ్ఞతలు తెలిపారు. హోప్ ఫర్ లైఫ్ హిమజ సహకారంతో విగ్గులు అందు బాటులోకి వచ్చాయని, క్యాన్సర్ భాదితులకు ఉచితంగా విగ్గులు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో హెల్పింగ్ మైండ్స సభ్యులు పురుషోత్తం, కిరణ్, అజిత్, షేక్ షా,ఆసీఫ్ పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఎనిమిది మంది అరెస్ట్



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: పేకాట స్థావరంపై దాడులు చేసి 8 మందిని అరెస్ట్ చేసినట్లు నిమ్మనపల్లె ఎస్ఐ లోకేశ్ రెడ్డి తెలిపారు. మండలంలోని కొమ్మిరెడ్డిగారిపల్లె సమీపంలోని వేపచెట్టు కింద పెద్దఎత్తున పేకాట ఆడుతు న్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి దాడులు చేసి నిందితులతో పాటు రూ.6,800 నగదు, పేక ముక్కలను సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: పెద్దవరం పాడు జిల్లా ఉన్నత పాఠశాల చైర్మన్గా కొంగాను శంకరయ్య ఎన్నికైన సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో గ్రామంలోని విద్యార్థులు తల్లిదండ్రులు నాయకులు అందరూ కలిసి తనను చైర్మన్గా ఎంచుకోవడం జరిగిందని నా మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం ఇచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను పాఠశాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసి మంచి పేరుని తీసుకొస్తానని శంకరయ్య అన్నారు

# మానవత స్వచ్ఛంద సేవలు అభినందనీయం

## మండిపల్లె డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ మానవత స్వచ్ఛంద సేవలు ప్రజలకు అందించడం అభినందనీయమని మండిపల్లె ట్రస్టు చైర్మన్, రవాణ, యువజన క్రీడా శాఖ మంత్రి సోదరుడు మండిపల్లె డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆధివారం లక్కిరెడ్డిపల్లె నలంద హైస్కూల్ నందు మానవతా వ్యవస్థాపకుడు రామచం ద్రారెడ్డి అధ్యక్షతన నూతన కార్యవర్గ కమిటి నిర్వహించారు. కార్యక్రమానికి లక్ష్మీప్రసాదురెడ్డి ముఖ్యల అతిథిగా హాజరయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండిపల్లె ట్రస్టు ద్వారా ఎంతో మంది పేదలకు మెరుగైన సేవలు అందించామని అలాగే మానవతా సంస్థ కూడా నిరుపేదలకు ఎంతో ఉపయోపడుతుందని భాడీఫ్రిజ్, శాంతిరథాలు నిరుపేద విద్యార్థులు ఆర్థికసాయం, అనారోగ్యంతో భాదపడేవారిని ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో 115 మండలాలల్లో మానవతా సేవలు అందించడం గొప్పవిషయమాన్నారు. మానవత సంస్థకు 10 సెంట్లు స్థలం కేలాటించాలని సభ్యులు లక్ష్మీప్రసాదురెడ్డిని అడగగాఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెల్లి సమస్యపరిస్కారం కోసం కృషి చేస్తామన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచి ఎన్నో సేవలు అందించారని ఆయన కొనియాడారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్ను కున్నారు మండల అధ్యక్షుడు డాక్టర్ షఫీనాయక్, కార్యదర్శిగా రామచంద్ర, బండపల్లె శ్రీనివాసలులును రవిశంకర్. నాగరాజు, రమణ, గంగిరెడ్డి, రవి, ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మానవతా సభ్యులు సెంట్రల్ కమిటీ డైరక్టర్లు గోపి, సహాదేవరెడ్డి, వై.ప్రసాదుయాదవ్, సుబ్రమణ్యం, శివగంగిరెడ్డి, చెన్నక్రిష్ణా, మాజి ఎంపిటిసి మదన్‌మోహన్ అరిపుల్లా, రాజు, పకీ రయ్యా, జయరాం. శివయ్యా, సుబ్బారెడ్డి, చైతన్యరెడ్డి, ఆంజనేయులు, వెంకటసుబ్బయ్యా రామాంజనేయులు, విశ్వనాద, జయచంద్రనాయుడు, లలితమ్మ, పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రద్దు చేసిన భవణ నిర్మాణ రంగ సంక్షేమ బోర్డును పునరుద్దరణ చేసి, నిర్మాణ రంగ కార్మికులను ఆదుకోవా లని, బి.కొత్తకోట మండలంలో ఇంటి నిర్మాణాలకు అవసరమైన ఇసుక సమస్య పరిష్కారం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ శివ, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం బాషాలు డిమాండ్ చేశారు. ఆదివారం బి.కొత్తకోట పట్టణంలో తాపీ మేస్త్రీలు, కూలీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ, సలీం బాషాలు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2006 సంవత్సరంలో సంక్షేమ బోర్డు ప్రారంభమై 2019 తరువాత గత ప్రభుత్వం సంక్షేమ బోర్డులు నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. మండలంలో ఇంటి నిర్మాణాలకు అవసరమైన ఇసుక లేక నిర్మాణ పనులు లేక నిర్మాణ రంగ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఇసుక సమస్య పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తంబళ్ళపల్లి నియోజకవర్గ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, ఏఐటీయూసీ బి.కొత్తకోట మండల కార్యదర్శి రఘునాథ్, మురళి, మేస్త్రిలు రామాంజులు, శంకర్, నరసింహులు, సూరి,రెడ్డెప్ప, మహమ్మద్ రఫీ,సురేష్, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కలికిరి సీఐగా రెడ్డి శేఖర్ రెడ్డి



కలికిరి మేజర్ న్యూస్ : కలికిరి నూతన సిఐగా రెడ్డి శేఖర్ రెడ్డి ఆదివా రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఆర్ మోహన్ ను ఎస్పీ ఆఫీసు వి ఆర్ కు బదిలి చేయగా తిరుమలలో క్రైమ్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న రెడ్డి శేఖర్ రెడ్డిని బదిలీ పై కలికిరికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని,ఇందుకు పోలీసు సిబ్బంది, మండల ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు.

## పీలేరు శాసనసభ్యునికి

# సమస్యల స్వాగతం



కెవిపల్లి మేజర్ న్యూస్ పీలేరు నియోజకవర్గం శాసనసభ్యుడు డైనమిక్ హీరో సాహసి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు పీలేరు నియోజకవర్గం వాసులు సమస్యలతో స్వాగతం పలుకుతున్నారు. గత పది సంవత్సరాలుగా మీకు తెలియని వ్యక్తి గాని గ్రామాలు గాని లేవు మీరు శాసనసభ్యుడిగా బాధ్యతలు స్వీకరించి సుమారు 50 రోజులు కావస్తున్న ఎన్నో సమస్యలు ఉన్న వాటిని పరిష్కరిస్తానని గతంలో తెలిపారు. 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న శాసనసభ్యులు ఏ ఒక్క పని చేయలేకపోయారు ఎందుకంటే ఆ శాసనసభ్యునికి అధికారాలే లేవు. కేవలం రిమోట్ కంట్రోల్‌గా ఉండేవారు. ఎన్నికల తేదీ ప్రకటించినప్పటి నుండి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తిరిగారు సమస్యలను తెలుసుకున్నారు. ఆ ఎన్నికల ప్రచార సభలలో మునుపటి శాసనసభ్యులు గురించి ఇంకులేని పెన్ను రబ్బర్ స్టాంపు వాయల్పాడు పౌరుషం లేదు అని అన్నారు. ప్రస్తుతం ఆ మూడు మీలో ఉన్నాయి. బాధితులు తీసుకున్న తర్వాత మండలాల వారీగా అభినందనలు తెలపటానికి వస్తున్నారు. కలికిరి నగిరిపల్లిలో విలేకరుల సమావేశంలో మీరు మాట్లాడుతూ పీలేరు మండలంలో పెరిగిన భూ ఆక్రమణలు పంచాయతీలో జరిగిన అవినీతిని గురించి వాటిని తూచా తప్పకుండా పాటించాలి. పీలేరు గ్రామ సర్వేనెంబర్ 135లో విస్తీర్ణం ఒక ఎకరా 75 సెంట్లు భూమిని పంచాయతీ కార్యాలయం 1952లో రెవిన్యూ అధికారులు డీకేటి పట్టా ఇచ్చారు. ప్రస్తుతం ఆ భూమిలో 75 శాతం ఆక్రమ నిర్మాణాలు ఉన్నాయి. వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి. పట్టణ జనాభా 70000 గా ఉన్నది. మీ పరిపాలనలో మున్సిపాలిటీగా చేయుటకు చర్యలు తీసుకోవాలి. వారపు సంత జాగాలో సగభాగం అన్యా క్రాంతం అయినది. పాత బస్టాండ్ లో పంచాయతీ చెందిన జాగాలో కొందరు ఆక్రమించుకుని భవనాలు కట్టుకున్నారు. కె.వి పల్లి మండలంలోని అడవి పల్లి రిజర్వాయర్లు పునరుద్ధరించాలి. పింఛా ప్రాజెక్ట్ జిల్లెల్ల మంద పంచాయతీలో ఉన్నది. ప్రాజెక్టు జాగా మాత్రం నియోజకవర్గంలో ఉండగా సాగునీరు రాయచోటి జిల్లా సుండుపల్లి మండలం ముడుంపాడు వాసులు ఉపయోగించుకుంటున్నారు. చేపలు కూడా ఆ ప్రాంతం వారే అమ్ముకొనుచున్నారు, కనీసం చేపలు పెంచి విక్రయించుకునే హక్కును కేవిపల్లి వాసులకు ఇవ్వాలి పీలేరు లోని మార్కెట్ కమిటీ లో ఆదివారం జరిగే గొర్రెల సంతలో వచ్చే రుసుములో సగభాగం సిబ్బంది నొక్కేస్తున్నారు. దీనిని అరికట్టే బాధ్యత మీరు తీసుకోవాలి.

## నిస్వార్థ సేవలకు విశిష్ట గౌరవం

### ధాత్రి స్వాతికి మహిళా సేవా వైభవరత్న అవార్డు ప్రదానం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ధాత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేసి నిస్వార్థ మైన సేవలు అందిస్తున్న డాక్టర్ శంకరావు స్వాతి చక్రపాణికి మహిళా సేవా వైభవరత్న అవార్డు వరించింది.లలిత కళా సమాఖ్య సేవా సామాజిక సాంస్కృతిక సంస్థ వారు 9 రాష్ట్రాలలోని సేవా,సాంస్కృతిక , సామాజిక రంగాల వారిని గుర్తించి హరిహర కళాభవన్ సికింద్రాబాద్,తెలంగాణ నందు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఏపీలోని అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ శంఖారవు స్వాతిచక్రపాణికి మహిళా సేవా వైభవరత్న అవార్డును ప్రదానం చేశారు. ధాత్రీ ఫౌండేషన్ సంస్థను స్థాపించి సామాజిక,సేవారంగంలో అందిస్తున్న ఉన్నత స్థాయి సేవలకు ఈ అవార్డును ప్రధానం చేసినట్లు ప్రముఖులు వెల్లడించారు. ధాత్రి ఫౌండేషన్ సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరింత విస్తృతం కావాలని వారు ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ ఇంతమంది ప్రముఖుల సమక్షంలో అవార్డును అందుకోవడం మధురానుభూతిని ఇచ్చిందన్నారు.ధాత్రి ఫౌండేషన్ ద్వారా నిస్వార్థమైన సేవలను అందిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ అవార్డు తన బాధ్యతను మరిం త పెంచిందని, తద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ సేవా సంస్థాన్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ శ్రీకృష్ణచాముండేశ్వర మహర్షి,బుల్లితెర నటుడు అల్లం అనిల్, హోమియో వైభవ ప్రవీణ డాక్టర్ వారణాశి మధు, లలిత కళా సంస్థ అధ్యక్షులు మహేంద్రవాడ వెంకటేశ్వర్లు,తొమ్మిది రాష్ట్రాల నుంచి వచ్చిన అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో అందరూ భాగస్వాములు కావాలి

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు నిచ్చారు. ఆదివారం జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి నుండి అనగా 12వ తేదీ నుండి 14వ తేదీ స్వాతంత్ర దినోత్సవ సంబరాలను రూపొందించుకున్న ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా నిర్వహిద్దామన్నారు. ఆయా కమిటీలకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులు, యువత వ్యాపారులు, పట్టణ ప్రజలు ఈ సంబరాల్లో పాల్గొని దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీ కొండయ్య నాయుడు, ఓం ప్రకాష్ జువెలరీ అధినేత ఓం ప్రకాష్,విజయభారతి పాఠశాల అధినేత డాక్టర్ ఎన్.సేతు,అప్పస్వ జిల్లా అధ్యక్షులు రఘునాథరెడ్డి, ఎస్టియు నాయకులు ఆర్.వి.రమణ, బొమ్మిశెట్టి పురుషోత్తం,వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న మినీ లారీ ఒకరు మృతి



చిన్నమండెం మేజర్ న్యూస్ : మండలంలోని దేవగుడిపల్లి హరిజనవాడ దగ్గర ఆదివారం ముందు వెళుతున్న ఆటోను వెనక నుండి మినీ లారీ ఢీకొనడంతో గంగులయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలకు వెళితే లక్కిరెడ్డిపల్లి మండలం నుండి చిన్నమండ మండలం, కలిబండ కలిగొండ గ్రామంలో నిశ్చితార్థం చేసుకొని తిరిగి లకిరెడ్డిపల్లికి వెళుతుండగా చిన్నమండెం మండలంలోని దేవగుడిపల్లి వద్ద మదనపల్లి నుండి వస్తున్న మినీ లారీ ముందు వెళుతున్న ఆటోను ఢీకొనడంతో ఏడు మందికి గాయాలయ్యాయి వారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గంగులయ్య అనే వ్యక్తి మృతి చెందగా మిగిలిన 6 మందికి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## వక్ఫ్‌బోర్డ్ భూములు పరిరక్షణ చేయాలని మంత్రికి వినతి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పట్టణం లో ఆదివారం మైనారిటీ వెల్ఫేర్ మంత్రిని కలిసి వక్ఫ్ బోర్డు భూములు ఆక్రమణదారుల నుండి పరిరక్షణ చేయాలని వినతి పత్రము ఇచ్చారు.ఈసందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కోట్ల విలువైన వక్ఫ్ భూములు ఆక్రమణలు జరిగాయని ఫిర్యాదులు ఇస్తే అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధి కోసం పూర్వం రాజులు,నవాబులు,మరియు ధనవంతులు తమకున్న సంపదలో కొంత భాగం దానం రూపంలో ఇవ్వడం జరిగింది ఈ భూములను 1956 లో సర్వే చేసి 1964 లో గజిట్ లో నమోదు చేసి ఈ భూమి మరియు ఆస్తులను పరిరక్షణ చేయడానికి వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది దీనితోపాటు ఈ వక్ఫ్ భూములు ఆక్రమణలు జరగకుండా పరిరక్షణ చేయడానికి 12 శాఖల ఉన్నత అధికారులకు ప్రత్యేక అధికారాలు ఇవ్వడం జరిగిందన్నారు.అయినా ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయి వక్ఫ్ భూములలో క్రయ,విక్రయాలు, ఆక్రమణలు చేయడం నేరమని ఎవరైన ఆక్రమణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వక్ఫ్ చట్టం, భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు,హైకోర్టు తీర్పులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఉత్తర్వులు చాలా స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయినా ఆక్రమణలు జరుగుతూ ఉన్నాయి.వివరాలు.. చాపాడు మండలము చియ్యపాడు గ్రామ పొలము సర్వేనెంబర్ 357,681లో 6. 22,3.92 ఎకరాలు, పెద్దపూరులూరు సర్వేనెంబర్ 62లో 15.70ఎకరాలు, చిన్నగురువలూరు సర్వేనెంబర్ 184లో3.47, బూడిదపాడు సర్వే నెంబరు 113 లో 4. 75ఎకరాలు, అల్లాడుపల్లె సర్వే నంబరు 203లొ 6.52ఎకరాలు. ప్రొద్దుటూరు మోడమీది పల్లి సర్వే నంబరు 278/1,260,307/1,307/2. 308/2లలో 1.02,1. 23,0.18,0.20,0.30 ఎకరాలు కొత్తపల్లి సర్వే నంబర్ 565లో 0.73 ఎకరాలు. కామనూరు సర్వే నంబరు 696/,696/714 లలో 0.26,5.70,5.70 ఎకరాలు..కల్లూరు సర్వే నంబరు 833లో 3.95 ఎకరాలు, యర్రగుంట్ల మండలము హనుమగుత్తి సర్వే నంబరు 431లొ 2.80 ఎకరాలు,చిలమకూరు సర్వే నంబరు 1113లొ 14.16 ఎకరాలు వక్ఫ్ భూమి ఆక్రమణదారుల చేతుల్లో వుంది పైన తెలిపిన ప్రాంతాలలో కడప జిల్లాలోని వక్ఫ్ భూములు ఆక్రమణలు జరిగాయని ఆధారాలతో సహా అనేక ఫిర్యాదులు గల్లీ నుండి ఢిల్లీ వరకు ఫిర్యాదులు చేయడం జరిగినది అయినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో యస్. మాలిక్, సయ్యద్ షరీఫ్,బాష తదితరులు పాల్గొన్నారు

## మాజీ సైనికుల సంక్షేమానికి తనవంతు సహకారం

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మాజీ సైనికుల సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన మాజీ సైనికుల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశసంరక్షణలో భారత సైనికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.వారికి మనం ఎంత చేసిన తక్కువేనన్నారు.నియోజకవర్గంలోని మాజీ సైనికులకు అన్నివిధాలా అండగా ఉంటానన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వారికి మరింత లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.మాజీ సైనికులకు కేటాయించిన భూములు దురాక్రమణకు గురికాకుండా కాపాడుతామన్నారు. వారి న్యాయపరమైన సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్,నాగూర్ వలి,జెసిబి వేణు,బాలు స్వామి,షంషీర్ నవీన్ చౌదరి,పూలకుంట్ల హరిబాబు, మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశంలో హిందువులపై దాడులను ఖండించిన బజరంగ్ దళ్

రామాపురం మేజర్ న్యూస్: బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హిందువులపై దాడులను విశ్వహిందూపరిషత్ భజరంగ్దళ్ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ గారు, హోంమంత్రి అమిత్ షా గారు చర్యలు తీసుకొని హిందువులను కాపాడాలని భజరంగదల్ అన్నమయ్య జిల్లా సంయోజక్ కొవ్వూరి వీరారెడ్డి డిమాండ్ చేశారు.

# టిడిపి కడప జిల్లా కార్యదర్శి పూజారి వీరభద్ర రెడ్డి



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ : విజయవాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్నటువంటి శిలా ఫలకం కొందరు ఆకతాయి వ్యక్తులు చేసిన పనిని చంద్రబాబుకు అంటగట్టడం సరికాదు అని టిడిపి కడప జిల్లా కార్యదర్శి పూజారి వీరభద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రిక సమాచారంగా తెలియజేస్తూ వారు మాట్లాడుతూ మొన్నటి దినం డాక్టర్ అంబేద్కర్ విగ్రహం కన్నా వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరు పెద్దది అని ఆయన ముందు ఉండే అభిమానులు దేశ నాయకులు వారిపై ఉన్న అభిమానంతో ఒక ఎమ్మెల్యే పేరు తొలగించినందుకు మీరు ఏమో రాష్ట్రమంతా ఏదో అయిపోతుంది అన్నట్టు వైకాపా నాయకులను చెప్పుకునే కొంతమంది రోడ్డు ఎక్కడం మరియు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న లోకల్ నాయకులు ఎవరు ఓతురు రసూల్, గోటూరు చిన్నప్ప , వల్లెపు వరప్రసాద్ వీళ్ళు ముఖ్యంగా ఉత్తమ కుమారులు మాదిరి రాష్ట్రానికి ఏం చేయకపోయినా చేసినట్టు భ్రమలో ఇంకా ఉండారు. పేరు తొలిగించినదానికి మీకు రోడ్లోకి వచ్చి నిరసన చెప్తున్నారు. మరి కడప జిల్లా యోగి వేమన విగ్రహం బయట వేసినప్పుడు మీరు ఏమయ్యారు . పులివెందులలో కొన్నిచోట్ల వైయస్ రాజ శేఖర్ రెడ్డి పేరు లేకుండా చేసినప్పుడు మీరేమయ్యారు. ఈరోజు ప్రజల వద్ద పాలన అని చంద్రబాబు నాయుడు చేస్తుంటే కొంతమంది అభిమానులు ఆయన పేరు తొలగిస్తే ఈ ప్రభుత్వానికి అంటగడతారా నీకు ప్రజలే కాదు ఆ దేవుడు కూడా అతి తొందరలో మీకు బుద్ధి చెప్తాడు ఇకనైనా మారండి అని టిడిపి కడప జిల్లా కార్యదర్శి పూజారి వీరభద్ర రెడ్డి పేర్కొన్నారు.

## రూరల్ ఎస్ఐ గా మహమ్మద్ రఫీ...

ప్రొద్దుటూరు (క్రైమ్)మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు రూరల్ ఎస్ఐ గా మహమ్మద్ రఫీ ఆదివారం భాద్యతలు తీసుకున్నారు. గతంలో కడప చిన్నచౌక్ ఎస్సై గా వుండి సాధారణ బదీలిపై ఇక్కడకు వచ్చారు. ఈయన అన్నమయ్య జిల్లా మరియు రాయచోటిలోని పలుప్రాంతాల్లో స్పెషల్ బ్రాంచిలో పనిచేశారు.

# కృష్ణానది బోర్డు సీమలో ఏర్పాటు చేయాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలో ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లు అయినప్పటికీ కృష్ణా బోర్డు కార్యాలయం రాష్ట్రానికి తరలించకుండా హైదరాబాద్ లో ఉండడం శోచనీయమన్నారు. మోడీ, బాబు, జగన్ వల్లే అందుకు కారణమన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ ఆధారంగా తెలుగుగంగ, హంద్రీనీవా, వెలుగొండ, కల్వకుర్తి, ఎస్ఆర్బిసి కుడి-ఎడమ జల విద్యుత్ కేంద్రాలున్నాయని తెలిపారు. కాబట్టి రిజర్వాయర్ సమీపంలోని రాయలసీమలో కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాటు చేస్తే సమంజసమన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

### కులశేఖర్ మృతి బాధకరం..

ప్రఖ్యాత నాటక రచయిత పల్లేటిలక్ష్మీ కులశేఖర్ ఆకస్మిక మృతి చాలా బాధాకరమని తులసిరెడ్డి అన్నారు. అనేక నంది అవార్డుల గ్రహీత కులశేఖర్ పవిత్రాత్మకు భగవంతుడు ప్రశాంతిని ప్రసాదించాలన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ

## పరోపకారి తిరుపాల్ రెడ్డి చిరస్మరణీయులు

## వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి





సింహాద్రిపురం మేజర్ న్యూస్ : సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు గ్రామానికి చెందిన దేవిరెడ్డి తిరుపాల్ రెడ్డి వ్యవసాయ కుటుంబంలో జన్మించాడని, గత మూడు దశాబ్దాల క్రితం పులివెందుల పట్టణానికి చేరుకొని, రెడ్డిమెస్ పేరుతో విద్యార్థులు, నిరుద్యోగులకు ఒక చిన్న భోజనశాల ఏర్పాటు చేసి, పేద విద్యార్థులకు నామమాత్రపు రుసుముతో నాణ్యమైన భోజనం అందించేవారని, పేదరికంలో ఉన్నవారికి తన వంతు సాయం అందించేవారని , సరిగ్గా పది సంవత్సరాల క్రితం ఇదేరోజు జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఆయన హఠాన్మరణం పొందారని, ఆయన దశమ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు దివ్యాంగులకు చేయూతన%శీ%దించడం అభినందనీయమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు.స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దేవిరెడ్డి తిరుపాల్ రెడ్డి దశమ వర్ధంతిని పురస్కరించుకొని, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక సంస్మరణ కార్యక్రమంలో వారు, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించి, ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రెడ్డిమెస్ యాజమాన్యం వారి సేవస్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈసందర్భంగా దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి ఆర్. వెంకటసుబ్బయ్య , శీలంసునీల్, దివంగత తిరుపాల్ రెడ్డి సతీమణి దేవిరెడ్డి నారాయణమ్మ, కుమారుడు దేవిరెడ్డి మాధవరెడ్డి, కుమార్తెలు సుమతి, పవిత్ర, అల్లుళ్లు గజ్జూరి కుళ్ళాయిరెడ్డి, మోహన్ రెడ్డి , తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బడి భోజన పథకానికి బుడ్డా వెంగళరెడ్డి పేరు నామకరణం చేయాలి



పులివెందుల రురల్ మేజర్ న్యూస్ :మధ్యాహ్నం బడి భోజన పథకానికి కర్నూలు జిల్లాకు చెందిన మహాదాత బుడ్డా వెంగళరెడ్డి పేరును నామకరణం చేయాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్ డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మధ్యాహ్న బడి భోజన పథకానికిడొక్కా సీతమ్మ పేరును నామకరణం చేయడం శుభ పరిణామం అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాములో మధ్యాహ్న భోజన పథకానికి గోరుముద్ద అను పేరును పెట్టారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గోరుముద్ద పేరు స్థానంలో డొక్కా సీతమ్మ పేరు నామకరణం చేయడానికి తాము సంపూర్ణంగా స్వాగతిస్తున్నామన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన బుడ్డా వెంగళరెడ్డి అనేక దానధర్మాలు చేసి చరిత్రలో నిలిచిపోయారన్నారు. నేటికీ ఆయన సేవా స్ఫూర్తి, జ్ఞాపకాలు, దానధర్మాలు రాయలసీమ ప్రాంత ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. అటువంటి మహాదాత బుడ్డా వెంగళరెడ్డిని మహాదాన ప్రభువు అని సీమ ప్రజలు కొనియాడుతున్నారని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన డొక్కా సీతమ్మ పేరును కోస్తాంధ్రలో కొనసాగిస్తూనే రాయలసీమ ప్రాంతంలో మధ్యాహ్న భోజన పథకానికి వెంగళరెడ్డి పేరును నామకరణము చేయాలని, ఆ మేరకు సీమ వాసిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ చూపాలని కోరారు.

## చెరువు పంపింగ్ స్కీముకు మరమ్మత్తులు చేసి నీరు నింపండి

### భూ అక్రమాలపై చర్యలు తీసుకోండి

ఒంటిమిట్ట, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన ఒంటిమిట్ట రెవెన్యూ కార్యాలయంలో ఒంటిమిట్ట చెరువు పంపింగ్ స్కీం మరమ్మత్తుల విషయంపై, చెరువులో నీటి నిల్వ విషయంపై, మండలంలోని భూ దురాక్రమిత సమస్యల విషయంపై శుక్రవారం ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు తాసిల్దార్ రమణమ్మతో సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు తాసిల్దార్ తో మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలుగా వైసీపీ హయాంలో ప్రభుత్వము ఒంటిమిట్ట చెరువు పంపింగ్ స్కీం మరమ్మత్తులపై నిర్లక్ష్యం వహించడం జరిగిందని చెరువులో నీరు నిల్వ చేయడంలో తీవ్రంగా విఫలమయ్యారని అన్నారు. ప్రస్తుతం కాల పరిస్థితుల దృష్ట్యా మండలంలో వర్షాభావం తక్కువగా ఉండటం వల్ల నీటి సదుపాయం లేనందున పంటలు పండించడంలో మండల రైతన్నలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని తాసిల్దార్ దృష్టికి తీసుకుని వచ్చారు. ప్రధానంగా వర్షాలు లేనందువల్ల మండల పరిధిలోని 15 గ్రామాల్లో నీటి బోర్లు ఎండిపోవడం జరిగిందన్నారు. సుమారు 600 అడుగుల లోతు పైచిలుకు బోర్లు వేసిన చుక్కనీరు పడని గడ్డు కాల పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. నీటి బోర్లు ఎండిపోవడంతో అరటి, పసుపు వగైరా పంటలలో ఎటువంటి దిగుబడులు లేక నష్టాలు చవిచూసి దిక్కుతోచని పరిస్థితుల్లో మండల రైతన్నలు జీవిస్తున్నారన్నారు. ఇదంతటికీ మూల కారణము సక్రమంగా వర్షాలు కురవకపోవడం వల్ల డ్యాములో నీరు ఉన్నప్పటికీ ఒంటిమిట్ట చెరువులో నీరు నింప లేకపోవడం వల్లనే ప్రధాన కారణంగా చెప్పవచ్చని నాయకులు తాసిల్దార్ కు తెలియజేయడం జరిగింది. కావున వీలైనంత తొందరగా ఉన్నత స్థాయి అధికారులతో చర్చించి ఒంటిమిట్ట చెరువు పంపింగ్ స్కీముకు మరమ్మతులు చేయించి శ్రీ కోదండరామ ఎత్తిపోతల పంపింగ్ స్కీం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు నీరు నిలువ చేసినట్లయితే మండల రైతన్నలు పంటల ద్వారా సస్యశ్యామలంగా వర్ధిల్లుతారని ఈ సందర్భంగా దేశం నాయకులు తాసిల్దార్ ను కోరడం జరిగింది. అంతేకాకుండా 2500 ఎకరాలు డి కే టి భూములు అన్యాక్రాంతం అయ్యాయని భూ బకాసురుల చేతుల్లో ఉన్నాయని కావున సత్వరమే సమగ్ర విచారణ చేయించి భూ బకాసురులను కనుగొని వారి నుంచి అన్యాక్రాంతమైన డికెటి భూములను ప్రభుత్వానికి అప్పగించి నిరుపేదలకు పంచవలసిందిగా వారు తాసిల్దార్ రమణమ్మ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కొమర. వెంకట నరసయ్య, మోదుగుల .నరసింహులు, రామదాసు, మామిళ్ళ. ఈశ్వ రయ్య, దున్నుతల .రఘురాం రెడ్డి, వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.